తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
29 ఏప్రిల్ 2026

పేజీలు : 08




Follow :



## మావోయిస్టు అగ్రనేత గణపతిని ప్రభుత్వం ఆదుకుంటుంది

మావోయిస్ట్ అగ్రనేత గణపతి వెంటనే జనస్రవంతిలో కలవాలని,గణపతిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మావోయిస్టు ఉద్యమాలు ఆపి ప్రజల మధ్యకు రావాలన్నారు. ప్రజల మధ్యనే ఉండి ప్రజల పక్షణ పోరాడాలని గణపతిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఆధునాతనమైన హంగులతో భారత్ ఫ్యూచర్ సిటీ

## హైదరాబాద్ నగరం భద్రతా నగరం

### నాల్గోవ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ

- మావోయిస్టు అగ్రనేత గణపతి జన జీవిన ప్రవంతిలోకి రావాలి
- గణపతిని ప్రభుత్వం ఆదుకుంటుంది
- రంగారెడ్డి జిల్లాలో అద్భుతం జరుగుతుంది
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

ప్రపంచ నగరాల కంటే గొప్పగా ఆధునాతనమైన నూతన హంగులతో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతుందన్నారు. హైదారాబాద్ నగరం భద్రతాను కలిగిన నగరమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సక్రమంగా నిర్వహించడం పని చేయడం వల్లనే ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్కాన్ పేట్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవనానికి మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణారావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...నాల్గో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామన్నారు.ప్రపంచ దేశాల నగరాల కంటే దీటుగా భారత్ ఫ్యూచర్ సిటీని

లోపలి పేజిలో

భారత్‌లో నాల్గో అతిపెద్ద నగరంగా 'ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలో అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని పేర్కొన్నారు. మావోయిస్టు అగ్రనేత గణపతి జనజీవన స్రవంతిలోకి రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఆయుధాలను వదిలి ప్రధాన ప్రవాహంలోకి వస్తే ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో శాంతి, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా భవిష్యత్తులో కీలక కేంద్రంగా ఎదుగుతుందని, ఫ్యూచర్ సిటీ ద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని సీఎం పేర్కొన్నారు. పరిశ్రమలు, ఐటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమం, భద్రత దృష్ట్యా ఆధునిక సదుపాయాలతో పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దీనివల్ల శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓగా సైదిరెడ్డి నియామకం

**కడ్తాల్, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న గంగాధర్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో సిపిఓగా పనిచేస్తున్న వి. సైదిరెడ్డిని కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓగా నియమిస్తూ కమిషనర్ సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన సైదిరెడ్డి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.





## పెట్రోల్ కొరతపై తాసిల్దార్ తనిఖీలు

- బంకుల వద్ద వాహనదారుల ఇబ్బందులు
- డీడీ చెల్లింపుల నిబంధనలే కారణమని యాజమాన్యం
- నిల్వల లోపంపై అధికారుల ఆరా
- కొరతకు బంక్ యజమానులే కారణమన్న ఆరోపణలు



## మమ్మురంగా కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం ఎన్నికల ఏర్పాట్లు

- మే 9న ఎంబీఏ గార్డెన్ లో కీలక సమావేశం..నూతన కమిటీ ఎన్నిక..
- బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిప్పల్ల వెంకటేష్

## రైల్వే స్టేషన్‌లో భారీ డ్రగ్ పట్టివేత

- రూ.11.4 కోట్ల విలువైన క్రిస్టల్ మెత్ స్వాధీనం
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఇద్దరు మహిళలు అరెస్ట్
- ట్రాలీ బ్యాగుల్లో తరలింపు.. డ్రగ్ రవాణా నెట్‌వర్క్‌కు గట్టి దెబ్బ

**సికింద్రాబాద్, ఏప్రిల్ 28 (జనం సాక్షి):**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై అధికారులు చేపట్టిన మెరుపు దాడిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.11.4 కోట్ల విలువ చేసే 11.4 కిలోల క్రిస్టల్ మెత్ (యాంఫెటమైన్) స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు మహిళలను అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రైళ్లలో తనిఖీలు నిర్వహించిన అధికారులు అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు

లోపలి పేజిలో



## పరిగి సబ్ జైల్ తనిఖీ చేసిన న్యాయమూర్తి

- ఖైదీలకు అందుతున్న వసతులపై ఆరా
- జైల్లో మౌలిక సదుపాయాల పట్ల సంతృప్తి
- ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ న్యాయమూర్తి రాధిక

మెయిన్‌లో

## నీట్ పరీక్షకు పగడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలో 1,179 మంది అభ్యర్థులు
- నాలుగు కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- కట్టుదిట్టమైన భద్రత, సమగ్ర సదుపాయాలు

మెయిన్‌లో

## రాయపోల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న రాయపోల్ సర్పంచ్
- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

# మూసివేసిన రేషన్ షాపులను వెంటనే ప్రారంభించాలి



**ఉప్పల్, ఏప్రిల్ 28 :** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పలు రేషన్ దుకాణాలు మూసివేయబడటంతో వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి మూసివేయబడిన రేషన్ షాపులను తక్షణమే తిరిగి ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. పౌర సరఫరాల శాఖ ఉప్పల్ సర్కిల్--×× పరిధిలోని అనేక రేషన్ దుకాణాలు పనిచేయకపోవడంతో పేదలు, రోజువారీ కూలీలు, వృద్ధులు, వికలాంగులు వంటి ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేషన్ సరుకుల కోసం లబ్ధిదారులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆహార భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని కూడా దెబ్బతీస్తోందని తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే మూసివేసిన రేషన్ షాపులను పునఃప్రారంభించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి, పూజారి హనుమంత్ పాల్గొన్నారు.

## పనికి ఆహార పథకం కూలీలకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేత



**బంట్వారం ఏప్రిల్ 28 (జనం సాక్షి )** మండల పరిధిలోని మద్వాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ గోరేమియా ఆధ్వర్యంలో వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ కూలీలకు సోమవారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ గోరేమియా మాట్లాడుతూ,,, వేసవికాలంలో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ చిన్నపాటి సహాయం అయినా చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు, గ్రామ అభివృద్ధి మాత్రమే కాకుండా గ్రామ ప్రజల ఆరోగ్యం కూడా తమ బాధ్యత అని అన్నారు, కూలీలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం తమ లక్ష్యం అని స్పష్టం చేశారు, ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## వీర్లపల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**బంట్వారం ఏప్రిల్ 28(జనం సాక్షి)** వీర్లపల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక మండలంలోని వీర్లపల్లి గ్రామ దేవాలయాలకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉగ్గెలి సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కుమ్మరి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బిల్లిపురం మధుసుధన్ రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, పండుగలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌లో హమాలీల కూలి పెంచాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు, ఏప్రిల్ 28(జనం సాక్షి):** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌లో హమాలీ కార్మికులు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు గత నాలుగు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, గడ్డి అన్నారం ఫ్రూట్స్ మార్కెట్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్జీఎస్ శ్రీనివాస్‌కు సమస్య పత్రాన్ని అందజేశారు. 14 రోజులలోపు సమస్యలను పరిష్కరించకపోతే పనులు బంద్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చందమోహన్ మాట్లాడుతూ, హమాలీల జీవన పరిస్థితులు దృష్ట్యా కూలి రేట్లు తక్షణమే పెంచాలని కోరారు. ఈ నెల నుంచే కొత్త రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన ఎస్జీఎస్ శ్రీనివాస్, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఇ. నర్సింహా, హమాలీ జిల్లా కార్యదర్శి వీరన్న, వేంకన్న, శివ, బల్‌రాజ్, మార్కెట్ హమాలీ అధ్యక్షుడు మసూద్ బాయ్, షరీఫ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలి

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి)** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు, శీతల పానీయాలు అందించేందుకు నాగోల్ డివిజన్ భారస పార్టీ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సాయినగర్ కాలనీ, నాగోల్ రిలయన్స్ ఫ్రెష్, జైపూరి కాలనీ, ఆనంద్ నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రం ద్వారా రోజువారీగా ప్రయాణించే ప్రజలు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, పాదచారులకు చల్లని తాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు ఉచితంగా అందించబడతాయి. ప్రజలు కూడా ఈ సేవను వినియోగించుకోవాలని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేసవికాలం ముగిసే వరకు ఈ చలివేంద్రం కొనసాగించబడుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పోచంపల్లి రాజేందర్ రెడ్డి ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పటి చిరంజీవి, శ్యామ్ సుందర్, గుత్తా భాస్కర్ రెడ్డి, నాయకులు, యువకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట దేవాలయంలో ఇన్స్పెక్టర్ భద్రత ఏర్పాట్ల పరిశీలన



**రాజేంద్రనగర్,ఏప్రిల్28(జనంసాక్షి)** నేరాల నివారణ అవాంఛనీయ సంఘటనలు నివారించేందుకు నార్సింగి ఇన్స్పెక్టర్ జి. హరి కృష్ణ రెడ్డి, సెక్టార్ ఎస్ఐ శ్రీరామ్ గోపి తో కలిసి గండిమైసమ్మ దేవాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దేవాలయం లోపల, బయట తగిన లైటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని దేవాదాయ శాఖ అధికారికి సూచించారు. భక్తుల భద్రత దేవాలయ ఆస్తుల రక్షణ కోసం అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.

# బాలల భద్రతపై అవగాహన

### షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి



**షాబాద్, ఏప్రిల్ 28(జనం సాక్షి) :** పిల్లల భద్రతలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. బాలల భద్రత వారం అవగాహన కార్యక్రమాన్ని షాబాద్ ఎమ్మార్వో అన్వర్, ఎంపీడీవో అపర్ణ తో కలిసి మంగళవారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు తెలుపుతూ, ఇంటర్నెట్ ఉపయోగం లో జాగ్రత్తలు తెలిపారు. పిల్లలకు మంచి మరియు చెడు స్పర్శ గురించి అవగాహన కల్పించాలి. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలపాలని అన్నారు. లైంగిక వేధింపుల నుండి ఎలా పోరాడాలో తెలిపారు. బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి క్లుప్తంగా వివరించారు. సమాజం గురించి అవగాహన ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, గ్రామ సర్పంచ్ గుండాల అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌అర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్-26



**ఖైరతాబాద్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ(హెచ్‌అర్ఎస్) ఎన్ఎండీసీ హైదరా బాద్ మారథాన్ 15వ ఎడిషన్ కోసం చారిటీ బిబ్స్ అధికారికంగా ప్రారంభించినట్లు మంగళవారం ప్రక టించింది. క్రీడల ద్వారా సామాజిక మార్పును తీ సుకురావాలనే తన నిబద్ధతను ఈ సందర్భంగా ర న్నర్స్ సొసైటీ పునరుద్ఘాటించింది. కార్యక్రమ పోస్ట ర్ ను లక్డీకపూల్ లోని ఎఫ్ టీసీసీఐలో జరిగిన మీ డియా సమావేశంలో ప్రముఖ మారథాన్ రన్నర్ సావన్ బార్వాల్ సమక్షంలో ఆవిష్కరించారు. అ నంతరం హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ చారిటీ బిబ్ చొరవ ద్వారా రన్న ర్లు భారత్ లోని అగ్రశ్రేణి మారథాన్ ఈవెంట్లలో ఒకటైన ఈ పోటీలో పాల్గొంటూనే, తాము ఇష్టపడే సామాజిక ప్రయోజనాల కోసం నిధులను సేకరించ వచ్చని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 35 స్వచ్ఛం ద సంస్థలు ఈ మారథాన్ తో అనుసంధానం అయ్యాయని తెలిపారు.

## ఎస్సీల కంప్లేట్ తీసుకొని ఎస్ఐ మాజీ ఎంపిటిసి మణయ్య వెల్లడి



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి)** గత కొద్దిరోజుల క్రిందట కాంగ్రెస్ సర్పంచ్ బంధ్యయ పద్మరం గ్రామంలో జరుగుతున్నా ఇదమ్మా జాతరకు వెళ్లరు అక్కడ తనపై కొందరు పడిరాక దాడి చేయడం జరిగింది మాజీ ఎంపీటీసీ మణయ్య మాట్లాడుతు ఈ ఘటనలో అన్యాయం జరిగింది దళిత బిడ్డలకు మాత్రమే అని అన్నారు తన పైన దాడికి ప్రేరేపించినవారు ఇద్దరు రెడ్డి లు రాంరెడ్డి కి బంధ య్య కు ఒక సీసీ రోడ్డు గొడవ ఉండేది మనుసులో పెట్టుకొని బంధయ్య పైకి బొమ్మగల యాదయ్య ను వృసిగోలిపి ఈ ఘటనకు తెరాలేపారు ఇందులో కొందరిని పోలీసులు అరస్టు చేసి జెల్క్ తరలించారు ఇదే బొమ్మగల రాములమ్మతో దరఖాస్తు ఇపిస్తే పోలీసులు తీసుకోవడం లేదు అని మాజీ ఎంపీటీసీ మణయ్య పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులకే పోలీసులు సపోర్ట్ చేస్తున్నారని తెలిపారు అగ్రవర్ణాల మధ్య బలే అయింది ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తులు వాస్తవానికి ఎస్సీ బీసీలకు ఎలాంటి సంబంధం లేదు అయినా ఇద్దరు రెడ్డిలు కలిసి ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తులను జైల్ పాల్ చేశారని పేర్కొన్నారు ఎమ్మెల్యేకు చెందిన వర్గం సర్పంచ్ పై దాడి చేస్తే ఇంతకు తెగించారు అదే ఎస్సీలపై దాడి జరుగుతే శంకరయ్య ఏం మాట్లాడారు కొద్ది రోజుల కింద జరిగిన నాగర్ కర్నూల్ ఘటనపై ఎందుకు స్పందించలేరు ఎమ్మెల్యే అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు సోని శేఖర్. రామ్ చరణ్. కార్మిక విభాగం నాయకులు నర్సింహులు. ఉప్ప సర్పంచ్ భాస్కర్. మాజీ ఎంపీటీసీ రాములు. వార్డు మెంబర్ లు వంశీ గౌడుగొని పల్లి నర్సింలు. భీమయ్య. మోతిలాల్. జాంగిర్ నరసింహులు. మహేందర్ అనిలు రమేష్ మల్లేష్ నరేష్ గౌడ్ కృష్ణ ఎదిర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం




**యాచారం, ఏప్రిల్ 28 (జనం సాక్షి )** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ నియో పోలీస్ వారి ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుండి ప్రజలు ఈ వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైద్యులు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులు కూడా పంపిణీ చేశారు. యశోద ఆసుపత్రి వైద్యులు ప్రజలకు తమ వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో టుడి ఈకో, ఈసీజీ, షుగర్, బిపి లాంటి అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. బయట ప్రైవేటు ఆసుపత్రులలో ఈ పరీక్షలు చేయించుకుంటే సుమారు 2 వేల నుండి 3 వేల రూపాయల వరకు ఖర్చులు అవుతాయి. ఈ శిబిరం ద్వారా సుమారు 200 మందికి పైగా ఈ టెస్టులను ఉచితంగా చేశామని తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో గాను ఉపయోగపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా లయన్ లీడర్ నరేందర్ రెడ్డి, జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి, పిడిజి లయన్ చెన్న కిషన్ రెడ్డి, డిజి సురేష్ జిజ్ఞాని, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్టార్ ప్రెసిడెంట్ రెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, జెడ్ సి లయన్ పి.సంజీవరెడ్డి, ఆర్ సి సర్దార్ సంతోక్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ పి.తిరుపతిరెడ్డి, బుడగ చందర్, తాటి శ్రీనివాస్, గాజుల శంకర్, జిఎస్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ సభ్యులు, కార్యక్రమ సహకార సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రవణ్ కుమార్, పవన్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

### టీనేజ్ ప్రెగ్నెన్సీ, ఎలోప్మెంట్‌పై విస్తృత అవగాహన

### కొందుర్గులో 'ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం



**కొందుర్గు,(జనంసాక్షి)** తొంభై తొమ్మిది రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ (చిన్న వయసులో గర్భం దాల్చడం), ఎలోప్మెంట్ (ప్రేమ పేరుతో పారిపోవడం) వంటి సామాజిక అంశాలపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ మరియు ఎంఆర్ఓ ఆజం అలీ మాట్లాడుతూ.. మైనర్ బాలికలు అవగాహన లేక తీసుకునే నిర్ణయాల వల్ల వారి భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంపిడిఓ అనురాధ మరియు సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు మరియు వేధింపుల నిరోధానికి కఠిన చట్టాలు ఉన్నాయని గుర్తుచేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమృత జోసెఫ్ మాట్లాడుతూ.. చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. సీడీపీఓ ఉదయ, అంగన్వాడీ సూపర్వైజర్ జోస్నా మరియు సఖి టీమ్ ప్రతినిధులు మహిళలకు, బాలికలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేఖ, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, ఏప్రిల్ 28 (జనం సాక్షి ) :** కాప్రా తాసిల్దార్ కార్యాలయంలో కాప్రా మండలానికి చెందిన 80 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి హాజరై లబ్ధదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేష్, డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ , అధికారులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్ట



**కాప్రా, ఏప్రిల్ 28 (జనం సాక్షి ) :** హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో, కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్మిస్తున్న 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణం తుది దశకు చేరుకుంది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి, స్వాతి నక్షత్ర సమూహూర్తంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ హనుమాన్ విగ్రహంతో పాటు మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి, వినాయక విగ్రహాల యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్ట నిర్వహించనున్నారు. 28 మంగళవారం సాయంత్రం దేవత మూర్తుల గ్రామోత్సవం ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. 29వ తేదీన ఉదయం, సాయంత్రం హోమాలు, దేవతామూర్తుల జలాధివాసం, 30వ తేదీ గురువారం ఉదయం, సాయంత్రం హోమాలు, ధాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాలను శ్రీ హంపి వీరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి, శ్రీ యోగానంద సరస్వతి స్వామి (అదిలాబాద్), శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, శ్రీ చిట్టి పెద్ది రామశర్మ ఆధ్వర్యంలో వైదిక బ్రాహ్మణులు యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్టగా నిర్వహించనున్నారు. విగ్రహ విశేషాలు ఆకట్టుకుంటున్నాయి. 54 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ విగ్రహ కిరీటాన్ని రాజస్థాన్ జైపూర్ నుంచి తెప్పించిన జర్కాన్ రత్నంతో అలంకరించారు. స్వామివారి సహజ నేత్రాలను (మనిషి కళ్లలా కనిపించే విధంగా) తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చారు. హృదయ భాగంలో అయోధ్య బాల రాముని దివ్యమంగళ స్వరూపాన్ని ప్రతిష్టించారు. ఆలయ గర్భగుడిలో మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామితో పాటు నవహనుమాన్ మూర్తులను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ముఖద్వారం ఇరువైపులా ఒకవైపు శివపార్వతులు, మరోవైపు లక్ష్మీనారాయణ మూర్తులను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాల్లో హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, కుషాయిగూడ బజరంగ్ దళ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాణ పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే ప్రతిష్ట పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని భక్తులను కోరారు.

## కృత్రిమ ఇంధన కొరతను అరికట్టాలి




**కాప్రా, ఏప్రిల్ 28 ( జనం సాక్షి ) :** ఆయిల్ కంపెనీలు సృష్టించిన కృత్రిమ ఇంధన కొరతను వెంటనే అరికట్టాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. ఎన్నికల అనంతరం ధరలు పెంచేందుకే ఈ కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్లపల్లిలోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సత్యం మాట్లాడుతూ కృత్రిమ కొరత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులతో మూతపడుతున్నాయని తెలిపారు. దీంతో పెట్రోల్, డీజిల్ అందుబాటులో లేక వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని, పంటలు చేతికి రాక రైతులు నష్టపోతున్నారని అన్నారు.హైదరాబాద్ నగరంలో ఉపాధిపై కూడా తీవ్ర ప్రభావం పడిందని, ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఇంధనం కోసం గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర దేశాలు ముందుచూపుతో నిల్వలు పెంచుకుంటుంటే, ప్రధాని మోడీకి ప్రతిపక్షాలను చీల్చడం లో ఉన్న శ్రద్ధ ఇంధన భద్రతపై లేదని విమర్శించారు. రష్యా, ఇరాన్ నుంచి చౌకగా చమురు దిగుమతి చేసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కృత్రిమ కొరతను నివారించి, డిమాండ్‌కు అనుగుణంగా ఆయిల్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, జి.శ్రీనివాసులు, ఎర్ర అశోక్, రాజశేఖర్ ప్రసంగించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎన్.శ్రీనివాస్, ఎం.శంకర్, బి.లింగస్వామి, నరేష్, సిహెచ్.యాదయ్య, పి.గణేష్, ఎం.ఎస్. రావు, బీవీ సత్యనారాయణ, దేవిరెడ్డి, శరత్, సృజన, సఫీయా, జి.యాదగిరిరావు, బి.నర్సింగ్ రావు, టి.నరసింహ, మణికంత, టి.రవీందర్ రెడ్డి, రాంబాబు, లక్ష్మీనారాయణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ,డీజిల్ కోసం బారులు తీరిన వాహనదారులు



**బొంరాస్ పేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి):** పెట్రోల్, డీజిల్ సరిపడ దొరకక వాహనదారులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది.బొంరాస్ పేట, తుంకిమెట్లలోని పెట్రోల్ బంకుల వద్ద సోమవారం పెట్రోల్ డీజిల్ లభించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు అర్ధరాత్రి తుంకిమెట్ల భారత్ పెట్రోలియం బంకుకు పెట్రోల్ ,డీజిల్ వచ్చిందని సమాచారం అందుకున్న వాహనదారులు మంగళవారం తెల్లవారేసరికి బంకుల దగ్గరకు బారులు తీరారు. బంకు యజమానులు పెట్రోల్, డీజిల్ పోయడం ప్రారంభించడంతో దొరుకుతుందో లేదో అనే ఆత్రుతతో ఎగబడడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. చివరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి పోలీసుల సమక్షంలో వాహనదారులు పెట్రోల్, డీజిల్ పోయించుకున్నారు.అసలే మండల పరిధిలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్న తరుణంలో డీజిల్ కొరతతో హార్వెస్టర్ వాహనాల యజమానులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అలాగే క్యూలైన్లో నిలబడి పెట్రోల్, డీజిల్ పోయించుకుని వెళ్లారు. ఇంధన కొరత లేకుండా చూడాలని వాహనదారులు అధికారులను కోరారు.

## ఘనంగా మాన్ పవర్ డెవలప్మెంట్ కాలేజ్ చైర్మన్ సతీష్ జన్మదిన వేడుకలు



**కాప్రా, ఏప్రిల్ 28, (జనం సాక్షి )** మాన్ పవర్ డెవలప్మెంట్ కాలేజ్ చైర్మన్ మల్యాల సతీష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి చైర్మన్ సతీష్ కు భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు,కాలని వాసుసులు బాట సారులు 800ల కు పైగా హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం డెవలప్మెంట్ కాలేజ్ కరస్పాండెంట్ మల్యాల నాగలక్ష్మి మాట్లాడుతూ చైర్మన్ జన్మదిన వేడుకలను గత 6 సంవత్సరాలుగా అన్నదానంతో పాటు పాలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాన్ పవర్ కాలేజీ యాజమాన్యం, అధ్యాపక బృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హామీ నిలబెట్టడం నా బాధ్యత

బండారి శైలజఆగిరెడ్డి



**చేవెళ్ల, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని చేవెళ్ల కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజఆగిరెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ 15వ వార్డులో మహిళల పెళ్లి ఖర్చులకు రూ.25 వేలు అందజేస్తానన్న హామీని మంగళవారం నెరవేర్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గుడిసె రాములు ఇంట్లో ఆయన కుమార్తె వివాహానికి రూ.25 వేలు అందించారు. ఆడబిడ్డ పెళ్లికి చేయూత ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాయకులు అత్తెల్లి రమణారెడ్డి, నరేందర్ రెడ్డి, గుత్తి శేఖర్, బీర్ల గణేష్ తదితరులు ఉన్నారు.

# ఐఎన్ టీయూసీ గ్రామ కమిటీ ఎన్నిక

**మొయినాబాద్, ఏప్రిల్28, జనంసాక్షి:** ఎత్తుబారుపల్లి గ్రామంలో చేవెళ్ల నియోజకవర్గం లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ అధ్యక్షతనలో లేబర్ సెల్ ఐ ఎన్ టీయూసీ నూతన గ్రామ కమిటీలు నియమించడం జరిగినది. ఈ కమిటీలలో తోల్కట్ట గ్రామ అధ్యక్షుడిగా వడ్ల రవీందర్ చారి ఎత్తుబారుపల్లి అధ్యక్షుడిగా మేకగూడెం శ్రీనివాస్ ఏకాగ్రీకంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు లేబర్ సెల్ గౌరవ అధ్యక్షురాలు పామేనా శ్రీ జ్యోతి భీమ్ భరత్ గారు మరియు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ అధ్యక్షులు సయ్యద్ వసీం గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎన్నుకోవడం జరిగింది. రంగారెడ్డి జిల్లా లేబర్ సెల్ గౌరవ అధ్యక్షురాలు పామేనా శ్రీ జ్యోతి భీమ్ భరత్ గారు మాట్లాడుతూ లేబర్ సెల్ సంబంధిత హక్కుల గురించి భవన నిర్మాణ మరియు కార్మిక చట్టాల గురించి 1996 సంవత్సరంలో కార్మిక చట్టం రూపొందిందని సెక్షన్ 12 ప్రకారం నమోదు చేసుకోవాలని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ యొక్క లేబర్ సెల్ హక్కుల ను సద్వినియోగం చేసుకోవాలని లేబర్ సెల్ లేబర్ హక్కుల గురించి దిశా



నిర్దేశం చెయ్యడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు తోల్కట్ట మాజీ సర్పంచ్ బొల్లిగిద్ద సత్యనారాయణ మొయినాబాద్ మండల ప్రెసిడెంట్ లేబర్ సెల్ కె హరినాథ్ గౌడ్ మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు ఎల్గని నరేందర్ గౌడ్, తోలకట్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు ఎతుబారుపల్లి నాయకులు ఉమ్మర్ ఖాన్, చనువల్లి కృష్ణ మల్లని దాస్, బేగరి రమేష్, బుర్ర ప్రశాంత్, చాకలి అనిల్, మేకగూడెం శ్రీకాంత్, బేగరి అశోక్, మేకగూడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన దేశాభివృద్ధికి కీలకం

### సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేసిన మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు

**కాప్రా, ఏప్రిల్ 28 ( జనం సాక్షి ) :** దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో జనగణన అత్యంత కీలకమని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు అన్నారు. మంగళవారం కాప్రా తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' ప్రక్రియలో భాగంగా ఆయన తన వ్యక్తిగత వివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధికి జనగణన ఒక దిక్సూచి వంటిదన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వానికి సమగ్ర సమాచారం ఉన్నప్పుడే, వారి అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా తమ వివరాలను



నమోదు చేసుకోవడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) శ్రీహరి, ఏఎంసి విజయరాజు, శానిటైజర్ సూపెర్వైసర్ సుదర్శన్, ప్రవీణ్ పలువురు జిహెచ్ఎంసి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సహాయం లబ్ధిదారులకు పారదర్శకంగా చేరాలి

### కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,ఏప్రిల్ 28(జనంసాక్షి):**ప్రభుత్వం అందించే సహాయం లబ్ధిదారులకు పారదర్శకంగా చేరాలని మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మహేశ్వరం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో 212 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు.తులం బంగారం ఇస్తానన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదారు.మంత్రి,ఎమ్మెల్యే వచ్చినప్పుడే చెక్కులు ఇచ్చే విధానాన్ని అధికారులు పక్కన పెట్టాలన్నారు.గతంలో ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టు,కల్యాణలక్ష్మి, మహిళ,గర్భిణీల ఆరోగ్యం,ఆడబిడ్డల భవిష్యత్తు కోసం తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు.సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఆలస్యం,అనవసర రాజకీయ చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మహేశ్వరం తహశీల్దార్ చిన్న అప్పలనాయుడు,ఎంపీడీవో శైలజ రెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ నరేష్,పలు శాఖల అధికారులు,పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో మహిళకు తీవ్ర గాయాలు

**వికారాబాద్ ఏప్రిల్ 28, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వికారాబాద్ పట్టణంలోని యంఆర్పి పెట్రోల్ పంపు సమీపంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో కోట్ పల్లి మండలం బార్వాద్ గ్రామానికి చెందిన బాలమ్మ (65) అనే వృద్ధ మహిళ కాలు నుజ్జు నుజ్జు అయ్యింది, రోడ్డు దాటుతున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఆమె కాలుపై ఎక్కింది. ఆమె తీవ్ర వేదనలో కదలలేని పరిస్థితిలో అక్కడే పడిపోయింది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆమెకు చికిత్స అందిస్తున్నారు, రోజువారీ కూలీ పని చేసుకునే నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి బంధువులు కోరారు.



# మహనీయుల జాతరను విజయవంతం చేయండి

## చేవెళ్ల నియోజకవర్గం మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, వైస్ చేర్మెన్ బేగరి రాజు

**మొయినాబాద్,ఏప్రిల్28, జనంసాక్షి:** ఈనెల 30వ తేదీన జరిగే మహనీయుల జాతరను విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బొర్రాన్ ప్రభాకర్, వైస్ చేర్మెన్ బేగరి రాజు, అన్నారు. మహనీయుల జాతరకు వాల్ పోస్టర్ ను మంగళవారం నాడు మొయినాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయులు ఆలోచన విధానాన్ని కొనసాగించాలని వారి ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు మహనీయులను స్మరించుకుంటూ వారి జయంతి కార్యక్రమాలు సందర్భంగా జరుపుకునే మహనీయుల జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు మహనీయులు చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మహనీయుల ఉత్సవాల కమిటీ చేవెళ్ల నియోజవర్గం వైస్ చైర్మన్ మాచనపల్లి రామస్వామి,




మహనీయుల ఉత్సవాల కమిటీ నియోజకవర్గం కమిటీ నాయకులు పూలపల్లి వెంకటేష్,మొయినాబాద్ మండల మహనీయుల ఉత్సవాలు కమిటీ సలహాదారులు యండి అన్వర్ ఖాన్, ఎత్ బార్ పల్లి,మాజీ ఉపసర్పంచ్ మేకగూడెం బిక్షపతి, రజక సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు చాకలి వినోద్ కుమార్, ఎండి నూర్ భాయ్, సురేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, యండి జాంగిర్ మహమ్మద్ ఇన్నోస్, సయ్యద్ ఇయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కమ్మెటలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర



**చేవెళ్ల, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించే వార్షిక బోనాల పండుగ మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతి కలగలిపిన ఈ మహోత్సవంలో మహిళలు బోనాలు సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, ఊరేగింపులు ఆకట్టుకున్నాయి. అమ్మవారి కృప కటాక్షాలు పొందాలనే ఆశతో గ్రామ పెద్దలు, యువకులు, ప్రతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా బోనాల సమర్పణతో పాటు వివిధ సంప్రదాయ ప్రదర్శనలు నిర్వహించగా, గ్రామమంతా ఉత్సాహభరితంగా కనిపించింది. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో యువతులకు అవగాహన

**చేవెళ్ల, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్ పరిధి వార్డులు, మండలంలోని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం యుక్త వయస్సు గల యువతులకు చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కౌకుంట్ల, రామన్నగూడ అంగన్‌వాడీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ పాల్గొని టీనేజ్ గర్భధారణ వల్ల తల్లి, శిశువు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలు పడే అవకాశముందని, విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోవడం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం ఉంటుందని వివరించారు. అలాగే ఎలోప్మెంట్ (తల్లిదండ్రులకు తెలియకుండా పారిపోవడం) వల్ల కుటుంబ సమస్యలు, చట్టపరమైన ఇబ్బందులు, భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని యువతులకు



అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, యువతులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రానున్న భవిష్యత్తుకు సమాచార విప్లవం ఎంతో కీలకం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** రానున్న సమీప భవిష్యత్తులో నూతన నగరాల ఏర్పాటు, ఆధునిక సమాజం నిర్మాణం కోసం సాంకేతిక సమాచార రంగం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. టిఐఎస్ఎస్ హైదరాబాద్ సౌజన్యంతో స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన 'హైదరాబాద్ పాలసీ కాంక్లేవ్ 2026' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో నూతనంగా ఏర్పాటు కానున్న నగరాలకు షిఫ్ట్ ట్రాన్స్పోర్ట్ పద్ధతిలో డాటా డ్రీవెన్ మొబిలిటీ ప్రణాళిక ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక సమాచారం అందించడం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ సరఫరా, సురక్షితమైన ప్రయాణం, సులువుగా అందరికీ అందుబాటులో ఉండేలా టెక్నాలజీ ట్రాన్స్ఫర్మేషన్, సమీకృత పట్టణ రవాణా విధానాన్ని నూతన నగరాలకు అందించే పద్ధతిని అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని కమిషనర్ సృజన వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన నగరాల అభివృద్ధి సుసాధ్యమని, సైబరాబాద్ నగరానికి ఇది చాలా కీలకమని కమిషనర్ తెలియజేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోమిన్ పేట ఏప్రిల్ 28 ( జనం సాక్షి)**

నేడు బుధవారం మోమిన్ పేట సహకార సంఘంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ శేఖర్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్పల్లి మార్కెట్ కమిటీమర్పల్లి వై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కోసిగి సురేందర్ తో పాటు మార్కెడ్ అధికారులు బ్యాంక్ అధికారులు డిసిఎంఎస్ అధికారులు ఉదయం 9 గంటలకు మొక్కజొన్న రైతులు వ్యవసాయ రైతులు ప్రకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన సూచించారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మాదాపూర్ డిసి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** కూకట్పల్లి జోన్ పరిధి మాదాపూర్ సర్కిల్ సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని సర్కిల్ ఉప కమిషనర్ పేర్కొన్నారు. 'ప్రజాపాలన-ప్రగతి పరిపాలన' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్కిల్ పార్వతి అంజయ్య నగర్ వార్డులో వివిధ విభాగాల అధికారులతో కలిసి డిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో, స్థానికులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగూడ జంక్షన్ పరిధి నుండి రామాలయం వరకు రోడ్డు వైన్డింగ్, ఫుట్పాత్ అభివృద్ధి, బాటిల్ నెక్ రెస్టారెంట్ పరిధిలోని స్మశాన వాటిక అభివృద్ధి, అలాగే ఫ్లైఓవర్ కింద ప్లే ఏరియా ఏర్పాటు గురించి డిసి సమాచారం సేకరించారు. తోపుడుబండ్ల వ్యాపారులు ఫుట్ పాత్ లను ఆక్రమించకూడదని, ప్రతి షాపు వద్ద తప్పనిసరి డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోకుంటే వారి షాపులను కొనసాగించకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. గచ్చిబౌలి వైపు రోడ్డు వైండింగ్, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో నో హాంకింగ్ జోన్స్, బైక్ రేసులు నిర్వహించకుండా కఠిన చర్యలు, వివిధ జంక్షన్ల అభివృద్ధి విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ పాట్ హోల్స్ ఉండకూడదని, మలుపుల వద్ద అద్దాలను ఏర్పాటు చేస్తే ప్రమాదాల నివారణకు కొంత వెసులుబాటు ఉంటుందని, ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో సైతం రోడ్ల వెంబడి వీధి దీపాలను తక్షణమే అమర్చాల్సిన అవసరాన్ని డిసి ఎత్తి చూపారు. వివిధ కాలనీలో పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తకుప్పల మనుగడ ఉండకూడదని, 99 రోజుల ప్రణాళికలో భాగంగా వాటిని పూర్తిగా ఎత్తివేయాలని సానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# సాఫ్ట్ మీడియా అకాడమీ పేరుతో విద్యార్థులకు టోకరా

- కూకట్‌పల్లిలో లక్షల ఫీజులు వసూలు చేసి పరీక్షలు లేకుండా కాలయాపన

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28(జనంసాక్షి ):** కూకట్‌పల్లిలో "సాఫ్ట్ మీడియా అకాడమీ" పేరుతో నడుస్తున్న సంస్థ విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి, సంవత్సరాలు గడుస్తున్నా పరీక్షలు నిర్వహించకుండా మోసం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సంస్థ ఎండీ పుష్పారెడ్డిపై కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు విముక్త చిరుతల కచ్చి పార్టీ ప్రతినిధి తెలంగాణ శ్యామ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ నేతలు నగేష్ సతీష్ కుమార్, మట్టే ప్రసన్న కుమార్ తెలిపారు. ఫీజులు చెల్లించి భవిష్యత్తు కోసం చేరిన విద్యార్థులు ఇప్పుడు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రశ్నించిన విద్యార్థులను యాజమాన్యం బెదిరింపులకు గురిచేస్తోందని, దురుసుగా ప్రవర్తిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సంస్థపై వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కేపీహెచ్బీలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించిన ప్రభుత్వానికి కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు



కూకట్ పల్లి, ఏప్రిల్ 28(జనంసాక్షి ): కూకట్‌పల్లి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సౌజన్యంతో కేపీహెచ్బీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్టీసీ కార్మికుల ఏండ్ల నాటి సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో భయాందోళనల్లో ఉన్న ఆర్టీసీ కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. ప్రభుత్వంలో విలీనం ద్వారా ఉద్యోగులకు రక్షణ లభించిందని కొనియాడారు. అనంతరం ఆత్మాహుతి చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# మహాలింగాపురం పరిధిలో జరిగిన సంఘటన బాధాకరం

### కార్మిక శాఖ మంత్రి వివేక్



**శంకర్ పల్లి, ఏప్రిల్ 28(జనం సాక్షి)** గ్యాంట్రీ క్రేన్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత పడ్డ సంఘటన బాధాకరమని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామ పరిధిలోని నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీలో గ్యాంట్రీ క్రేన్లు ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన ఈదురు గాలులు భారీ వర్షానికి క్రేన్లు కూలడంతో ప్రమాదం జరిగిందని షెడ్డులో వర్షానికి తలదాచుకుంటున్న 17 మంది కార్మికులు బలయ్యారని అన్నారు. సంఘటనా స్థలంలోనే ముగ్గురు మృతి చెందగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆయన మంగళవారం ఉదయం పరామర్శించారు. మీరు ఏ ప్రాంతం వారు? ఇక్కడికి ఎన్ని రోజులైంది? ప్రమాదం ఎలా జరిగింది అనే వివరాలపై మంత్రి ఆరా తీశారు. కంపెనీ వారితో మాట్లాడి మృతుల కుటుంబాలలో ఒకరికి శాశ్వత ఉద్యోగం వచ్చేలా చూస్తామన్నారు. కార్మిక చట్టం ప్రకారంగా వారికి అందే ఎక్స్ గ్రేషియా తో పాటు యాజమాన్యంతో కూడా వారికి పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు పూర్తిగా కోల్పోయే వరకు వైద్యం ఖర్చులు కంపెనీ భరిస్తుందని స్పష్టం చేశారు. కార్మిక శాఖ అధికారులు ఇప్పటికే కంపెనీని సందర్శించాలని పూర్తి వివరాలు సేకరిస్తున్నారని జరిగిన ప్రమాదం నిబంధనలకు విరుద్ధంగా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహాలింగాపురం గ్రామ పరిధిలోని సంఘటన జరిగిన ప్రాంతాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తో కలిసి మంత్రి వివేక్ సందర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది? ఈదురు గాలులతోనే ప్రమాదం జరిగిందా? కంపెనీలో అన్ని ప్రమాణాలు పాటించారా? కార్మికుల భద్రతకు యాజమాన్యం తీసుకున్న చర్యలు అనే వివరాలపై పూర్తి నివేదిక అధికారుల ద్వారా తెప్పించుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి కార్మికుల కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

# కళలతోనే సామాజిక చైతన్యం



**ముషీరాబాద్, ఏప్రిల్ 28 (జనం సాక్షి):** చిన్నపిల్లల్లో సామాజిక చైతన్యం రేకెత్తించాల్సిన బాధ్యత కళాకారులలో ఉన్నదని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. అనేకమంది నృత్య గురువులు కూచిపూడి, భరతనాట్యం, సంగీతం, అభినయం నేర్పిస్తున్నవారు పేద పిల్లలకు సేవా భావంతో నేర్పిస్తున్నవారు ఉన్నారన్నారు. అలాంటి గురువులందరికి కళాధాతృత్వం తో పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాలోత్సవం ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా రెండు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సాంస్కృతికి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా సుద్దాల అశోక్ తేజ పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉన్న పేదరికం దోపిడీ కులమత విద్వేషాలు మూఢనమ్మకాలపై ప్రజలు ప్రశ్నించవద్దు అనేటువంటి దౌర్జన్యం వల్ల, నలిగిపోతున్న సమాజానికి దారి చూపుతూ సమాజ శ్రేయస్సు కోసం ప్రశ్నించడం నేర్పించే ఉదాత్తమైన కార్యక్రమం బాలోత్సవం చేపడుతుందని కళాకారులందరి నుంచి బాలోత్సవం కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల మనస్తత్వం చిన్నది పిల్లలకు చిన్నప్పుడు ఏం నేర్పిస్తే అదే నేర్చుకుంటారు పసితనంలోనే సమాజాన్ని పరిచయం చేయాల్సిన అవసరం ఉండదు పేదరికం దోపిడీ మూఢనమ్మకాలపై అవగాహన శాస్త్ర దృక్పథం పై స్థానంలోనే నేర్పించాల్సిన అవసరం ఉన్నదని ఇవన్నీ నటన రూపంలో అభినయ రూపంలో సంగీతం రూపంలో వాళ్లను చైతన్యం చేయగలగాలి సమాజం పట్ల అద్భుతమైన అవగాహన ఇవ్వగలగాలి అప్పుడే కళాకారుల సేవ సమాజానికి అందిస్తున్నట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బాలోత్సవం సాంస్కృతిక విభాగం కన్వీనర్ సుజావతి అధ్యక్షత వహిస్తూ తెలంగాణ ఆధ్వర్యంలో పిల్లల చైతన్యం కోసం బాలోత్సవాలు సాంస్కృతిక ఉత్సవాలు, చదువులోనూ రాణించలనే ప్రోత్సహించడానికి మంచి మార్కులతో పాసైన 7, నుండి 10 వ తరగతి విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలు, ఆటల పోటీలు, కథలు వ్యాసరచనలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నృత్య గురువులు ఇందిరా పరాశరం, రమణి సిద్ధి మాట్లాడుతూ తెలంగాణ బాలోత్సవం ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా కళాకారులకు గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు ఇ.మమత, ఆఫీస్ కార్యదర్శి బ్రాహ్మణి, కమిటీ సభ్యులు మహేష్ దొరికే తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత హక్కులపై అవగాహన కార్యక్రమం



**శంకర్ పల్లి, ఏప్రిల్ 28(జనం సాక్షి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పిల్లల భద్రత హక్కులపై అవగాహన కల్పించారు. మహిళ శిశు దివ్యాంగుల ,వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంలో కౌమార గర్భధారణ మరియు ఫలయాన కేసులపై అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల భద్రతపై ఆన్లైన్ సేఫ్టీ, మానసిక ఆరోగ్యం, వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో... ఆర్డిఓ పార్థసింహారెడ్డి, తాసిల్దార్ సురేందర్, మున్సిపల్ చైర్మన్ సాధారణ కుమార్, వైస్ చైర్ పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్, ఎంపీ ఓ గిరిరాజు, మండల వైద్యాధికా రేవతి, ఏసి డిపిఓ హర్షవర్ధని, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు కార్లు ఢీకొని ఇద్దరు మృతి





**తలకొండపల్లి ఏప్రిల్ 28(జనంసాక్షి):** ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. తలకొండపల్లి సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఆమనగల్లు నుండి అంతారం గ్రామానికి వెళ్తున్న కారు,వెల్జాల్ నుండి హైదరాబాదుకు వెళ్తున్న మరో కారు వెల్జాల్ శివారులో రెండు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అంతారం గ్రామానికి చెందిన శారదమ్మ (52)పెద్ద శ్రీను(45) అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ఇరువురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ శ్రీను గౌడ్,పెద్దమ్మ,రిషి,మురళీధర్ శాస్త్రి,దత్తు,లను చికిత్స నిమిత్తం హైదరాబాదు ఆస్పత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొడంగల్, ఏప్రిల్ 28 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ శివకుమార్ గుప్తా మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి ,రుద్రారం ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి ,రమేష్ లు రెబ్బెన కట్ చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# ఆధునాతనమైన హంగులతో భారత్ ఫ్యూచర్ సిటీ

ఆదర్శ నగరంగా తీర్చిదిత్తమన్నారు. పెట్టుబడిదారుల ఒప్పందాలు ఫ్యూచర్ సిటీలోనే జరిగేలా కార్యాలయమును ఏర్పాటు చేస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ ను అద్భుతంగా నిర్వహించామన్నారు. ప్రపంచ స్థాయి పెట్టుబడుల నిలయంగా హైదరాబాద్ మారిందన్నారు.భూమిలేని నిరుపేదలకు భూమి ఇచ్చిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఉపాధి హామీ చట్టం,విద్య, సమాచార హక్కు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెచ్చామన్నారు.ఫ్యూచర్ సిటీకి భూములు ఇచ్చే రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల సమస్యలను వినాలన్నారు.అధికారులు పేదల పట్ల మానవ దృక్పథంతో వ్యవహరించాలన్నారు.రంగారెడ్డి జిల్లాలో అద్భుతం జరుగుతుందన్నారు.ప్రతిపక్ష పార్టీలు ఏడుస్తూనే ఉన్నా మేము అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఫ్యూచర్ సిటీలో కలపని గ్రామాలల్లో గ్రామసభను ఏర్పాటు చేసి తీర్మానాలను జిల్లా కలెక్టర్ కు పంపాలన్నారు.ప్రజల ఆకాంక్షాలకు అనుకూలంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.విడతలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.స్కిల్ యూనివర్సిటీ లో యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మావోయిస్టులోకి వెళ్లిన వారు జన స్రవంతిలోకి రావాలన్నారు. ఆదివాసీ, గిరిజన యువతకు కోసం ప్రభుత్వం గిరి దర్శక్ కార్యక్రమం ద్వారా ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు.



**గిరి దర్శక్**

గిరి దర్శక్ కార్యక్రమంలో భాగంగా 20 మంది గిరిజన యువతకు నియామక పత్రాలను అందజేశారు. నియామక పత్రాలను అందుకున్న యువతకు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలలో గిరి దర్శక్ లను నియమిస్తామన్నారు. గిరిజనులను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గిరిజన బిడ్డలను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు కేఎల్ఆర్,తీగల కృష్ణారెడ్డి,డీజీపీ శివధర్ రెడ్డి,పలు శాఖల ఉన్నతాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కొరతపై తాసిల్దార్ తనిఖీలు

**జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**
పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తాసిల్దార్ జగదీశ్వర్ స్థానిక పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. బంక్ యాజమాన్యాల వద్ద నిల్వలు, సరఫరా పరిస్థితులపై వివరాలు సేకరించారు.ప్రస్తుతం పెట్రోల్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు తమ వాహనాలను తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఇంధన కొరత లేదని చెబుతున్నప్పటికీ, స్థానికంగా బంకుల్లో పెట్రోల్ లేకపోవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.ఈ కొరతకు గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టగా, డీడీల చెల్లింపుల నిబంధనలు మారడమే ప్రధాన కారణమని బంక్ యజమాన్యాలు తెలిపాయి. గతంలో సరఫరా అనంతరం చెల్లింపులు చేసే విధానం ఉండగా, ప్రస్తుతం ముందుగానే డీడీ మొత్తాన్ని చెల్లించాలని నిబంధన విధించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.అదనంగా, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందన్న అంచనాలతో సరఫరాలో ఆలస్యం జరుగుతోందని, అవసరమైన మొత్తంలో నిధులు లేక డెలివరీ తీసుకోవడంలో సమస్యలు ఎదురవుతున్నాయని యాజమాన్యాలు అధికారులకు వివరించాయి.పరిస్థితిని సమీక్షించిన తాసిల్దార్, ఇంధన సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, ఏప్రిల్ 28 (జనం సాక్షి )** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన కీ శే బత్తిని ఈశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, అలాగే శామీర్ పేట కు చెందిన డీజీ వెంకటేష్ గౌడ్ – దుర్గా దంపతులు వారి కుటుంబ సభ్యులు, దూడల వంశీ గౌడ్ వారి కుటుంబ సభ్యులు, బండి బాల్ రాజ్ గౌడ్– మహేశ్వరి దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించగా, లాల్ గడి మలక్ పేట కు చెందిన చాట్లపల్లి నాగేష్– నిర్మల దంపతులు వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం అన్నదానానికి అంద జేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# క్మామిడి గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవం

ఆలయ ట్రస్ట్ చైర్మన్ చిట్టీపు మల్లారెడ్డి..!!
నవాబుపేట్ మంగళవారము ఏప్రిల్ 28 (జనం సాక్షి)
స్వస్తి శ్రీ చంద్రమాన శ్రీ ఫరా బావ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి 27వ తేదీ సోమవారం నుండి వైశాఖ శుద్ధ త్రయోదశి 29 బుధవారం వరకు స్థానిక ఎకమామిడి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, వినాయకుడు, ఊరడమ్మ, పోచమ్మ, మైసమ్మ, నాగదేవత, నబి శిలా, శిఖర ధ్వజస్తంభం ప్రతిష్ట శ్రీ శారదాంబ దేవి పవిత్ర ఉత్సవం త్రయాన్నిక ఆహ్వానం కార్యక్రమానికి నవాబుపేట్ మండల పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమాన్ని ఆలయ ట్రస్ట్ చైర్మన్ చిట్టీపు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ నర్మదా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య, తెలంగాణ రాష్ట్రం ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ షిప్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు సబిత ఇంద్రారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుముల తిరుపతి రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారా సింగ్ జాదవ్, ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని ట్రస్ట్ చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు. శ్రీ వెంకటేశ్వర భజన మండలి ఎక్ మామిడి గ్రామం ఆధ్వర్యంలో ఏ త్రాజ్పల్లి, దాతాపూర్,వట్టిమేనపల్లి, తిమ్మారెడ్డిపల్లి,ఆర్కతల, పూలపల్లి, మాదిరెడ్డిపల్లి,పులుమామిడి,ఎల్లకొండ, యావపూర్, లింగంపల్లి నాగిరెడ్డిపల్లి,చిట్టిగిద్దా, అత్తాపూర్, చంచల్పేట్, నారెగుడా, మీనపల్లి కలా,మాదారం, గేటు వనంపల్లి,మదనపల్లి, వికారాబాద్ బాల్రెడ్డి గూడెం, చీమలదరి, బాల్రెడ్డి గూడ, గంగారం, ముబారక్ పూర్, దేవరంపల్లి, చక్రంపల్లి, కంకల్, ఉమ్మెత్తలా, పెళ్లిమడుగు, మూలమడ,కుమ్మరిగూడ, గుల్లగూడ, గ్రామాల భజన భక్తులు హాజరై యొక్క రాకంచెర్ల భజన కీర్తనలను కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామ ప్రజలు హాజరై ధ్వజస్తంభాన్ని నిలుపుతున్న సందర్భంగా అందరూ హాజరుకావాలని గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని అందరూ హాజరుకావాలని ట్రస్ట్ చైర్మన్ మల్లారెడ్డి, గ్రామ సర్పంచి నర్మదా, ఉప సర్పంచ్ నాగరాజ్, పంచాయతీ వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, గ్రామం పెద్దలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరు పేరుపేరునా అందరూ ఈ యొక్క హనుమాన్ దేవస్థానముకు వచ్చి మొక్కులు తీర్చుకోవాలని వారు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామంలోని యువజన సంఘాల నాయకులు అన్నలు అమ్మలు అక్కలు గ్రామం పెద్దలందరూ హాజరై ఈ కార్యక్రమానికి కోరుచున్నారు.

# మార్కండేయ కాలనీ కిరాణా కొట్టులో దొంగతనం

**యాలాల ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** యాలాల మండలం మార్కండేయ కాలనీలో సోమవారం అర్ధరాత్రి సమయంలో దొంగతనం చోటుచేసుకుంది. కాలనీకి చెందినటువంటి మాకాలి శ్రీనాథ్ తండ్రి సాయన్న అను వ్యక్తి తన ఇంటికి దగ్గరలో శంకర్ వాళ్ళ ఇంటిలో ఒక చిన్న కిరాణా షాపు నడుపుకుంటూ ఉన్నాడు. నిన్న అనగా 27.04.2026 సోమవారం నాడు రాత్రి 9 గంటల సమయంలో 30000/- వేల రూపాయలను ఒక బ్యాగులో భద్రపరిచి కిరాణా షాప్ లోనే పెట్టి ఇంటికి వెళ్లిపోయి తిరిగి ఉదయం షాపు తెరుద్దామని షాపు వరకు రాగా షట్టర్ కు ఉన్నటువంటి తాళం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టి అందులో ఉన్నటువంటి 30000 వేల రూపాయల నగదును మాత్రమే దొంగిలించి మిగతా ఎటువంటి వస్తువులు ముట్టుకోలేదు అని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరుగుతుందని ఎస్సై విట్టల్ రెడ్డి తెలియజేశారు.



## ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో దామరగిద్ద 9 వ వార్డులో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్ తాళ్ళపల్లి నరసింహులు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, పడాల రాములు ఉన్నారు.

## బాలికలను రక్షిద్దాం - బాలికలను చదువిద్దాం.

**జిల్లెడు చౌదరి గూడ (జనం సాక్షి)** బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం బాల్య వివాహాలపై అవగాహనచెప్పటారు వీరన్న పేట రెండవ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ ఇంద్ర ఆధ్వర్యంలో ఈ అవగాహనా కార్యక్రమం చెప్పటారు ఇందులో టీచర్ ఇంద్ర మాట్లాడు తూ బాలికలు చిన్నవయసులో పెళ్లిలు చేస్కోవదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివ సర్పంచ్. గర్భని బాలింతలు పాల్గొన్నారు.



# మమ్మురంగా కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం ఎన్నికల ఏర్పాట్లు

- మే 9న ఎంబీఏ గార్డెన్ లో కీలక సమావేశం..నూతన కమిటీ ఎన్నిక..
- బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిప్పల్ల వెంకటేష్



**కడ్తాల్ ఏప్రిల్ 28(జనంసాక్షి):**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికల కోసం సన్నాహాలు జోరుగా కొనసాగుతున్నాయి.మే 09న శనివారం ఎంబీఏ గార్డెన్ లో నిర్వహించే సమావేశంలో సంఘానికి కొత్త అధ్యక్షుడు,కార్యవర్గాన్ని ఎన్నిక చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్ ప్రకటించారు.మంగళవారం కడ్తాల్లో బీసీ సంఘం ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా యువజన సంఘం,బీసీ సంక్షేమ సంఘానికి వేరువేరుగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా,ప్రజాస్వామ్య విధానంలో జరుగుతుందని తెలిపారు.గత పదేళ్ల కాలంలో బీసీల హక్కుల సాధన కోసం పలు ఉద్యమాలు చేపట్టామని పిప్పల్ల వెంకటేష్ పేర్కొన్నారు.మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరిగిన ఉద్యమాల్లో బీసీ నాయకులతో కలిసి చురుకుగా పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు వివరించారు.కడ్తాల్ పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘానికి ప్రత్యేక భవనం నిర్మాణం కోసం అప్పటి గ్రామపంచాయతీ పాలక మండలి మద్దతుతో సుమారు 3000 గజాల స్థలం కేటాయించడాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ భవనం నిర్మాణం ద్వారా బీసీ సమాజానికి మరింత సేవలు అందించే దిశగా ముందడుగు పడిందన్నారు.అదేవిధంగా కడ్తాల్ బస్టాండ్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంఘం చరిత్రలో ఒక ముఖ్య ఘట్టమని పేర్కొన్నారు.పూలే ఆశయాలను ప్రేరణగా తీసుకుని బీసీ సమాజ అభివృద్ధికి కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ ఎన్నికల సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీసీ సంఘ సభ్యులు,యువజన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ద్వారా కొత్త నాయకత్వం వెలుగులోకి వచ్చి బీసీ సంక్షేమానికి మరింత ఊతమివ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్,బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కేశని మహేష్,ప్రధాన కార్యదర్శి మూడ రవి,నాయకులు కందికంటి సుధాకర్ గౌడ్,సత్యం యాదవ్,మాలే మల్లేష్ గౌడ్,దేవేందర్ గౌడ్,మహేశ్వర్,మిర్యాణం సంతోష్ కుమార్,దోనాదుల